వీధుల్లో..భౌ భౌ

- కుక్కల స్వైరవిహారంతో జనం బెంబేలు
- వరుసగా పిల్లలు,వృద్ధులపై దాడులు
- దవాఖానల పాలవుతున్న జనాలు
- ప్రాణాలు పోతున్నా..పట్టించుకోని అధికారులు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో రోడ్డుపై సంచరిస్తున్న వీధికుక్కలు

మేడ్చల్ రూరల్, జూలై 25: కుక్కలు దాడులు చేసి మనిషి ప్రాణాలు హరించినా, గాయపర్చినా అధికారుల్లో చలనం లేక పోవడం ప్రాణసంకటంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్న జవహర్‌నగర్‌లో పసిపాబిడ్డపై 15 కుక్కలు దాడి చంపిన ఘటన మరువక ముందే గుండ్లపోచంపల్లిలో నాలుగేండ్ల చిన్నారిపై ఏకంగా ఐదు వీధి కుక్కలు మూకుమ్మ డిగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని ప్రెస్టేజ్ గ్రీన్ వెంచర్‌లో జరుగుతున్న నిర్మాణాల్లో పని చేయడా నికి వచ్చిన కూలీలు అక్కడనే గుడిసె వేసుకుని ఉంటున్నారు. అందులో ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన ఓ కుటుంబంలోని నాలు గేండ్ల చిన్నారుడు గగన్ గుడిసెల ముందు బుధవారం ఆడు కుంటుండగా కుక్కలు మూకుమ్మడి దాడి చేసి ముఖానికి, మెడకు తీవ్రంగా గాయపర్చడంతో అతనిని నగరంలోని ఉస్మా నియా దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. నాలుగు నెలల క్రితం మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఓ చిన్నారిని తీవ్రంగా గాయపర్చిన సంఘటన అప్పట్లో అందరిని కలువరపర్చింది. పట్టణాలు, గ్రామాలు అని తేడా లేకుండా మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని గ్రామాలు, కాల నీల్లో ఎక్కడ చూసినా వీధి కుక్కల బెడద విపరీతంగా పెరి గింది. రోడ్లపై గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బయభ్రాంతుకు గురి చేస్తున్నాయి. మహిళలు, చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. చేతిలో కర్ర లేనిదే మార్నింగ్ వాకిం గ్‌కు వెల్లలేని పరిస్థితి నెలకొన్నది. కుక్కల బెడద నివారించా లని గ్రామ, మండల, మున్సిపాలిటీల వారిగా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని, సంఘటన జరిగినా సమ యంలో హడావిడి చేయడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టి చిన్నారుల ప్రాణాలకు హాని కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

కుక్క కరిచిన బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం

బాలుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తున్న గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ శ్రీహరి

మేడ్చల్ రూరల్, జూలై 25: గుండ్లపోచంపల్లి మున్సిపాలి టీలో కుక్కల దాడిలో గాయపడి ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతున్న బాబు గగన్‌ను పలువురు పరామ ర్శించి, అతని చికిత్సకు ఆర్థిక సహాయం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ శ్రీహరిలు రూ. 15 వేలు, మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కుక్కల నివారణకు చర్యలు

గుండ్లపోచంపల్లి మున్సిపాలి టీలో కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. బుధ, గురువారాల్లో బ్లూ క్రాస్ సంస్థ సిబ్బందిని పిలి పించి మున్సిపాలిటీలో కుక్క లను పట్టించాం. మరో రెండు మూడు రోజుల్లో వీధిల్లో ఉన్న కుక్కలను పట్టించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.అప్పటి వరకు ప్రజలు సహకరించాలి.

- శ్రీహరి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకున్నా వాటి బెడద పెరిగిపోతు న్నది. సంవత్సర కాలం నుంచి కుక్క లను పట్టిచ్చిన వెంటనే ఉన్న కుక్క లకు తోడుగా కొత్త కుక్కలు వచ్చి చేరుతున్నాయి. నేడు కౌన్సిల్ సమా వేశం ఏర్పాటు చేసి కుక్కల పూర్తి నివారణ చర్యలు తీసుకునేందుకు నిర్ణయం చేయనున్నాం. వానాకాలంలో కుక్కల దాడులు చేసే అవకాశం అధికంగా ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి, చిన్నారులను ఒంట రిగా వదలకుండా చూడాలి.

- లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్

బడ్జెట్‌లో మత్స్యకారులకు కేటాయింపులేవీ..?

రామంతాపూర్: రాష్ట్ర బడ్జెట్‌లో మత్స్య కారు లకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని తెలంగాణ బీజేపీ ఫిషర్‌మెన్ సెల్ కన్వీనర్ కాపర్తి మోహనకృష్ణ విమర్శించారు. గురువారం రామం తాపూర్‌లో ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ చేయుటకు ఎలాంటి ప్రణాళికలు ప్రకటించనం దుకు ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అటు కేంద్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన ద్వారా మాత్రమే మత్స్యకారుల సంక్షేమాన్ని కొనసాగు తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మత్స్య కారు లను గుర్తించాలన్నారు.

నేడు గంగమ్మ కల్యాణం

రామంతాపూర్,జూలై 25: రామంతాపూర్ చిన్న చెరువులో వెలసిన గంగాభవానీ ఆలయంలో శుక్రవారం గంగాభవానీ అమ్మవారి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సత్త య్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు మల్లయ్య తెలి పారు. ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, బండారి లక్ష్మా రెడ్డి,తదితరులు హాజరవుతారన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

పీర్జాదిగూడ మేయర్‌పై 9న అవిశ్వాసం

పీర్జాదిగూడ,జూలై 25: పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిపై ఇటీవల స్థానిక డిప్యూ టీ మేయర్, కార్పొరేటర్లు కలెక్టర్ గౌతమ్‌కు ఈనెల 18న నోటీసులు అందజేసిన దరిమిలా ఆగస్టు 9వ తేదీన అవిశ్వాస తీర్మానం నిర్వహించాలని అధికా రులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రొసిడింగ్ అధికారిచే మేయర్ పదవిపై సమావేశం జరుగు తుందని అధికారులు వెల్లడించారు.

దుప్పట్లు పంపిణీ

ఉప్పల్, జూలై 25: తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నాచారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని పేదలకు, కార్మికులకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, శ్రీనివా స్‌రెడ్డి, నర్సింగరావవు, లక్ష్మణ్, సుధాకర్, రాజు, బీమ్‌రావు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీమంత్రి కేటీఆర్‌కు శామీర్‌పేటలో బొకే ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్యతదితరులు

శామీర్‌పేట,జూలై25: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యేలు, నేతలతో గురువారం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు శామీర్‌పేట మీదుగా వెళ్తూ ఆలియాబాద్ క్రాస్‌రోడ్డులోని పిస్తా హౌజ్ హోటల్‌లో ఆగారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతలు వారికి ఘనస్వాగతం పలికారు. మధ్యాహ్న సమయం కావడంతో బీఆర్ ఎస్ నేతలతో కలిసి భోజనంచేశారు. రాజకీయ పరిస్థితులపై వివిధ మండ లాల నేతలపై చర్చించారు. కేటీఆర్ వెం ట ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, కౌశిక్ రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, గంగుల కమ లాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, శంబీపూర్, మాజీ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్క సుమన్ తదితరులు ఉన్నారు. కేటీఆర్, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికిన వారిలో ఎంపీపీ ఎల్లుబాయిబాబు, జడ్పీటీసీ అనితాలాలయ్య, జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ప్రణీత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాద వ్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

Educating Since 1990
SAMSKRUTI
COLLEGE OF ENGG & TECH
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Telangana)
AN AUTONOMOUS INSTITUTION
Ghatkesar Muncipality, Medchal Dist., Hyderabad-501301
Visit us: www.samskruti.ac.in, email: info@samskruti.ac.in
Accredited by NBA NAAC A+
Ph: 9701368992
TG ECET-2024 SPOT ADMISSIONS
The eligible and interested candidates may obtain application form college or website between 26-07-2024 to 29-07-2024 for spot admissions against vacant seats for the following:
ECE / CSE / CSE (AI&ML) / CSE (DS)
Last date for submission of application is 29-07-2024 upto 4.00 P.M.
Application submitted candidates may attend for spot admissions on 30-07-2024 in the college campus along with the original certificates and required fees. The Spot admissions will be conducted as per the guidelines of the convenor TG ECET-2024
Date: 26-07-2024 Sd/- Principal

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా బోనాలకు ఏర్పాట్లు

క్యాంప్ కార్యాలయంలో బోనాల పండుగ ఏర్పాట్లపై నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 25: బోనాల పండుగకు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్‌లో బోనాల పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే నాయ కులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని 153 ఆలయాలకు బోనాల పండు గను వైభవంగా నిర్వహించడానికి రూ.61.75లక్షలు మంజూరుచేసి చెక్కులను అందజేశామని అన్నారు. మరికొన్ని ఆలయాలకు ఆర్థిక సహాయం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయా లని ఆలయాల కార్యవర్గ సభ్యులను కోరామన్నారు. మున్సిపాలిటీ, విద్యుత్, వాటర్ వర్క్స్, పోలీసులతో కలిసి సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కిశోర్, విజయశేఖర్, సురేం దర్, ప్రభాకర్, బాలి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముదిరాజ్‌ల రిజర్వేషన్‌ను బీసీ (డీ) నుంచి బీసీ (ఏ)లోకి పునరుద్ధరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లా డుతూ ముదిరాజ్‌ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరి ష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కృష్ణమూర్తి ముదిరాజ్, ఉపాధ్యక్షులు వంశీముదిరాజ్, భిక్ష పతిముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సంపత్‌ముదిరాజ్, కోశాధికారి ప్రసా ద్‌ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, మహేష్‌ముదిరాజ్, కనకయ్యముది రాజ్, డి సంపత్‌ముదిరాజ్, లింగంముదిరాజ్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

రామంతాపూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

రామంతాపూర్,జూలై 25: రామంతాపూర్ డివిజన్‌లోని భరత్‌నగ ర్‌లో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్విహించారు. చైర్మన్ సూరం రాంరెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్,రాజు యాదవ్,సూర శంకర్,శ్రీనివాస్‌రెడ్డి,రాజు, సంతోష్,ప్రవీణ్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

మల్కాజిగిరి, జూలై 25: ఆర్టీసీ బస్సులు నడుపుతున్నప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ డివిజన్ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచిం చారు. గురువారం హకింపేట్ ఆర్టీసీ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందు తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై ఏసీపీ అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బస్‌లను ఎడ మవైపు ఆపాలని, వెనక నుంచి వస్తున్న వాహనాలకు అడ్డుగా ఆపవ ద్దని అన్నారు. పెద్దవాళ్లు బస్ ఎక్కుతున్నప్పుడు ఎట్టిపరిస్థితుల్లోను బస్‌ను ముందుకు నడపవద్దని, వారు పూర్తిగా లోనికి వచ్చిన తర్వాత నడపాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తు సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని అన్నా రు. ప్రయాణికులపట్ల మర్యాదగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

థీమ్ పార్కు పనులు పరిశీలన

మల్లాపూర్, జూలై 25: మల్లాపూర్ డివిజన్‌లో తుది దశకు చేరు కున్న థీమ్ పార్కు పనులను గురువారం జీహెచ్ఎంసీ చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్, అడిషనల్ కమిషనర్ సునందరాణి కార్పొరేటర్ పన్నాల దేవేం దర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పార్కులో దాదాపు పనులు పూర్తి అయ్యాయని, ఇంజినీరింగ్ పనులు వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే క్రీడా పరికరాలు, విద్యుద్దీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని కార్పొరేటర్‌కు అధికారులు తెలిపారు. త్వరలోనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకొని పార్కును ప్రారంభించే దిశగా కృషి చేస్తానని అడిషనల్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, మేనేజర్ లోకేష్, శ్రీవాణి, జెస్సి, నాయ కులు ప్రవీణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో నంబర్ వన్ నాగారం

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 25: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో నంబర వన్‌గా చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సంతోష్ నగర్ కాలనీలో రూ. 16.60 లక్షలు, 9వ వార్డు విజయపురి కాలనీలో రూ. 10.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను చైర్మన్ ప్రారంభించారు.కార్యక్ర మంలో వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు అనిత, లక్ష్మి, శ్రీనివా స్‌గౌడ్, నాయకులు సుధాకర్‌రెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

బోడుప్పల్, జూలై25: బోనాల ఉత్సవాలను నగర ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని బోడుప్పల్ నగర పాలక సంస్థ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పేర్కొన్నారు. బోడుప్పల్ పరిధిలో ఈనెల 28న జరిగే బోనాల జాతరలో భాగంగా గురువారం స్థానిక సీఐ గోవిందరెడ్డితో కలిసి బంగారు మైసమ్మ ఆలయంతో పాటు పలు ఆలయాల్లో పండుగ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యతివ్వాలి

పీర్జాదిగూడ, జూలై 25: పోలీస్‌స్టషన్‌ల పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో సిబ్బంది ఎళ్లవేళల అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు గురువారం కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్ష ణలో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అధికారుల, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిస రాలను పరిశీలించి రికార్డులతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీ టీవీల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్య లను స్టేషన్ అధికారులను అడిగితెలుసుకున్నారు. మహిళా భద్ర తకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ చక్రపాణి,సీఐ గోవిందరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఆషాఢ బోనాలు

మేడ్చల్, జూలై 25: మేడ్చల్ ఆర్టీసీ డిపోలో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు, ఉద్యోగులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి, అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఏఈ స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్ చెరువులో పడి మహిళ మృతి

జవహర్‌నగర్, జులై 25: చెరువులో పడి మహిళ మృతి చెందింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌న గర్ కార్పొరేషన్ కార్మికనగర్‌లో రంగస్వామి, భార్య నాగమ్మ, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. నాగమ్మ(40)పారి శుధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. ఈ నెల 24న ఇంట్లో చెప్ప కుండా నాగమ్మ బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం వెతి కినా సమాచారం లభించలేదు. అంబేద్కర్‌నగర్ చెరువులో ఓ మ హిళ మృతదేహం కనిపించిందని... స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా నాగమ్మనే అని గుర్తించారు. వెంటనే పోలీసు లకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని మృతదే హాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మెదడు వాపు వ్యాధి నివారణకే జేఈ టీకా

కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యురాలు

ఓల్డ్ అల్వాల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకా ఇస్తున్న సిబ్బంది. పక్కన డాక్టర్ యాకేందర్‌రెడ్డి

- పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్‌ను వేయించాలి
- డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రఘునాథ్‌స్వామి సూచన

కాప్రా, జూలై 25: ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు మెదడు వాపు వ్యాధి నివారణ టీకా (జపనీస్ ఎన్సెఫాలిటీస్ వ్యాక్సి న్)ను వేయించాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథ్‌స్వామి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా ప్రో గ్రాం అధి కారి డాక్టర్లు శ్రీదేవి, మల్లీశ్వరిలతో కలిసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథ్‌స్వామి జేఈటీకాలను విద్యా ర్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి పదిహేను సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు, చిన్నారులకు తప్పనిసరిగ్గా అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలను వేయించాలని టీకాలపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేపట్టామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు గల వారు 4లక్షల 86వేల మంది ఉన్నారని, తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకు నేందుకు తల్లిదండ్రులు విధిగా టీకాలు వేయించాలని ఆయన సూచించారు. అనంతరం టీకాలపై ఉపాధ్యాయులు, విద్యార్థు లకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కుషాయిగూడ పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ రమాదేవి, ఉపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

- **మేడ్చల్ కలెక్టరేట్:** మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ టీకాలు వేయించాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గైడ్ సూచించారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు జేఈ టీకా కార్యక్రమాన్ని చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఆగస్టు 14 వరకు టీకాలు వేస్తామ న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీహరిగౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, ఏఎన్ఎం రేచల్, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెదడు వాపు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ పరిశీలిం చారు. కార్యక్రమంలో హెచ్.ఎంపాపిరెడ్డి,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.
- **కీసర:** కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జేఈ వ్యాక్సి న్‌ను గురువారం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సరిత ప్రారం భించారు. అనంతరం భోగారంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో జేఈ వ్యాక్సిన్‌ను వేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** మల్లాపూర్ జడ్పీ హైస్కూల్లో మెదడు వ్యాపు నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్య క్రమంలో డాక్టర్ జి. వినోద్ , ఏఎన్ఎంలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** అల్వాల్‌లోని స్కూల్స్‌లో మెదడు వాపు(జేఈ–జపనీస్ ఇన్‌సెఫిలైటిస్) వ్యాధి రాకుండా విద్యార్థులకు వ్యాక్సినేషన్‌లు ఇచ్చారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ప్రభు త్వ పాఠశాలలో వ్యాక్సినేషన్‌లు ఇచ్చారు. ఈ సందర్భంగా అల్వాల్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసన్ డాక్టర్ యాకేందర్ రెడ్డి మెదడు వాపు వ్యాధి రాకుండా ముందస్తుగా పదిహేను సంవ త్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్లు ఇస్తున్నామని, పిల్లల తల్లి దండ్రులు వైద్య సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నేరేడ్‌మెట్, జూలై 24: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషకరమని మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వీరేశం అన్నారు. గురు వారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఏఎన్ఎం చంద్ర కళ, శోభ పర్యవేక్షణలో వైద్య శిబిరం ప్రారంభించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట రమణ, కిష్టయ్య, డేవిడ్ పాల్, రంగనాథం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముసురే..ముసురు..

కాప్రా, జూలై 25: కాప్రాలో గురువారం ఎడతెరిపి లేకుండా చిరు జల్లులతో కూడిన వర్షం కురిసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లలేక పోయారు. పలు కాలనీల్లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచింది. జీహెచ్ఎంసీ ఎమర్జీన్సీ మాన్‌సూన్ బృందాలు ఆయా ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు ఎప్పటిక ప్పుడు చర్యలు తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని అధికారులు సహా యక చర్యలను పర్యవేక్షించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ డీసీ ముకుందరెడ్డి కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాప్రా, జూలై 25: చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరి ష్కరించేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శివసాయినగర్ ఫేజ్2లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించేం దుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో నూతన విధిదీ పాలను ఏర్పాటు చేసుందుకు చర్యలు తీసుకోవడంతో పాటు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్య క్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

డ్రైవర్ బలవన్మరణం

మేడ్చల్, జూలై 25 : డ్రైవర్ బలన్మరణానికి పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో కుతాడి రమేశ్(54) నివాసం ఉంటూ డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం మేడ్చల్ మున్సిపా లిటీ గిర్మాపూర్‌లోని నిర్జన ప్రదేశంలో ఉన్న చెట్టుకు ఉరేసుకున్నాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కార ణాలు తెలియరాలేదు.

డీప్ లర్నింగ్‌తో మెరుగైన బోధన


శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్ లోకనాథం

మేడ్చల్, జూలై 25: డీప్ లర్నింగ్ సాంకేతిక పరిజ్ఞానంతో బోధన మెరుగ్గా నిర్వహించవచ్చని శిక్షకులు రామసుబ్బారెడ్డి, శ్రీనివాస్ అన్నారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన వాణి కార్యక్రమంలో గురువారం ముగిసింది. చివరి రోజు ఇంట్రడ క్షన్ టు డీప్ లెర్నింగ్ అండ్ మెషిన్ లర్నింగ్, డీప్ లెర్నింగ్ ఫర్ కార్డి యోవాస్క్యూలర్ ఇమేజ్ ఎనాలిస్ అంశాలపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో సాంకేతిక పరిజ్ఞా నం ప్రభావవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు. బోధనారంగంలో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, మెరుగ్గా బోధించవచ్చ న్నారు. డీప్‌లర్నింగ్ టెక్నాలజీ బోధనతో పాటు ఎన్నో రంగాలకు ఉప యుక్తంగా ఉంటుందని తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని తరగతి గదిలో ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా శాల చైర్మన్ జక్కులనర్సింహ రెడ్డి, కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, డీన్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు .

బోధనా వృత్తి పవిత్రమైనది

భాస్కర యోగిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్

మేడ్చల్, జులై 25: బోధనా వృత్తి పవిత్రమైన దని మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ అన్నారు. గురు వారం కళాశాలలో గురు వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ రచయిత డాక్టర్ భాస్కర్ యోగిని ఘనంగా సత్క రించారు.కార్యక్రమంలో కన్వీనర్లు శ్రీకాంత్, ఖలీ దాబేగం, డీన్‌లు, అధ్యా పకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నేరేడ్‌మెట్,జూలై 25: నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం వినాయకనగర్‌చౌరస్తాలో నేరేడ్‌మెట్ ఎస్సై లు శ్రీనివాస్, రమేశ్‌తో పాటు స్పెషల్ టీం తో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసు లు నమోదు చేశారు. తనిఖీల్లో నేరేడ్‌మెట్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాహనాలు తనిఖీలు చేస్తున్న ఎస్సై శ్రీనివాస్

SUMMONS/NOTICE
NOTICE TO JUDGEMENT DEBTOR/ DEFENDANT
IN THE COURT OF THE HON'BLE II ND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE CUM II ND ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE COURT - CUM - II ND ADDITIONAL FAMILY COURT : MEDCHAL - MALKAJGIRI DISTRICT
AT : MEDCHAL
E.P.No. 224 of 2023
in
O.S.No. 837 of 2014
BETWEEN:
Sri M. Ravinder ...Decree Holder/Plaintiff
And
Sri M. Srinivas ...Judgment Debtor/Defendant
To
Sri M.Srinivas, S/o. M.Mallaiah, Age: 48 years, Occ: Business, R/o. Flat No. 507, "B" Block, Silver Spring Apartments, C/o. Modi Buildings, Suchitra Road, Venkateswara Nagar, Quthubullapur, Hyderabad-54, A.P. (Judgment Debtor/Defendant)
SUMMONS
Please take notice that the Decree Holder/Plaintiff had filed the above E.P. praying this Hon'ble Court may be pleased to issue warrant for attachment of the E.P. Schedule A & B immovable properties of Judgment Debtor Under Order 21 Rule 54 of CPC and to proclaim and sell the same Under Order 21 Rule 64 & 66 of CPC for realizing decreetal amount of Rs.37,91,078/- and the same is posted for your notice and the above matter is posted to 06-09-2024.
You are hereby advised to appear before the above designated Court at 10.30 a.m. on 06-09-2024 in person or by an advocate duly instructed. Therefore make it convenient to attend the Court on the said date and time before the Hon'ble Court. In the event of your failing to appear before the designated Court, matter will be heard and appropriate orders will be passed by the Hon'ble Court in accordance with law.
(BY ORDER OF THE COURT)
M/s. V.RAMCHANDER GOUD, S.THIRUNATHAN,
Advocate, H.No. 1-11-59/B, New Bowenpally, Secunderabad-11, Cell No. 9885177045.
Email: thirunathan.s@gmail.com